బ్రహ్మణ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సోంపేట: మండలం బారువ గ్రామానికి చెందిన హరిశంకర పాఢి కుటుంబానికి సోంపేట ఒడియా బ్రహ్మణ సంక్షేమ సంఘం తరుపున రూ.51,500వేలు ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. నిరుపేద బ్రహ్మణ కుటుంబానికి చెందిన హరిశంకర్‌పాఢి మృతిచెందడంతో ఆ సంఘ సభ్యులు చందాలుగా సేకరించిన మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కూర్మనాథ పాణిగ్రాహి, ప్రధాన కార్యదర్శిసింహాచలం పాఢి, కోశాధికారి షణ్ముఖ పాణిగ్రాహి, గౌరవాధ్యక్షులు భువనేశ్వర్ ప్రసాద్ ప్రాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్‌లో వెండి పతకం సాధించిన 'పద్మావతి' విద్యార్థి

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలకు చెందిన విధ్యార్థి, నర్సిపురం భాస్కరరావు రెజ్లింగ్ పోటీల్లో వెండి పతకం సాధించారని కళాశాల డైరక్టర్, సిహెచ్.దుర్గాప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో నిర్వహించిన 68వ అంతర్ జిల్లా రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి, వెండి పతకం కైవసం చేసుకున్నారని అన్నారు. ఇంతటి ప్రతిభ కనబర్చిన భాస్కరరావుకు కళాశాల ప్రిన్సిపాల్, ఈ.ముసలినాయుడు, ఏ.వో, మెండ మోహన్‌దాస్‌నాయుడు, అధ్యాపకులు, విధ్యార్థులు అభినందించారు.

పల్లె పండుగ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ఈ మండలం తుంగం పంచాయతీ కృష్ణచంద్రపురంలో సోమవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా, సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ సిమ్మ గోవిందరావు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. జయంత్ ప్రసాద్, ఈఓపి ఆర్ డి, ఐ. పద్మజ, ఉప సర్పంచ్ ప్రసాద్ సంతబొమ్మాలి మండలం పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు, తుంగం పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాసరావు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జైహింద్ సేవా ఫౌండేషన్ దాతృత్వం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని గొర్లెపాడు గ్రామానికి చెందిన బూర్లి శ్రీకాంత్ 20 ఏళ్ల కుర్రాడు ఇటీవల ఒకేసారి అనేక రకాల వ్యాధులకు (ఎపెండిసైటిస్, పచ్చకామర్లు, డయాలసిస్) గురయ్యాడు. వైద్యానికి సుమారుగా 4 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. శ్రీకాంత్ నిరుపేద కుటుంబానికి చెందిన విషయం తెలుసుకున్న జైహింద్ సేవా ఫౌండేషన్ సభ్యులు గొర్లెపాడు గ్రామంలో శ్రీకాంత్ ఇంటికి చేరుకొని 10వేల రూపాయలు ఆర్థిక భరోసాగా అందజేశారు. అనంతరం జైహింద్ సేవా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మిగతా స్వచ్ఛంద సంస్థలు దాతలు ముందుకు వచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

గడ్డికుప్ప దగ్ధం...

మంటలు అదుపు చేస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-టెక్కలి: మేజర్ పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ 9వ లైన్లో బత్తుల నారాయణరావుకు చెందిన గడ్డి కుప్పలకు మిట్ట మధ్యాహ్నం సమయం లో ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. దీంతో ఒక్కసారిగా పరిసరాల్లో పొగ కమ్ముకోవడంతో చుట్టుపక్కల స్థానికులు గమనించి బాధితులకు సమాచారం ఇవ్వగా వచ్చి చూసేసరికి మంటలు చెలరేగుతున్నాయి. దీంతో బాధితుడు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాడు. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. గడ్డి కుప్ప కాలిపోవడంతో నష్టం వాటిల్లిందని బాధితుడు, కుటుంబీకులు దుఃఖించారు.

కొనసాగుతున్న టెట్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కొనసాగుతోంది. సోమవారం రెండు షిఫ్ట్ కలిపి శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో 200కు 184 మంది హాజరయ్యారు. ఈ నెల 3న ప్రారంభమైన ఈ పరీక్షలు 21వ తేదీ వరకు కొనసాగుతాయి.

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు

సిసి రోడ్డుకు ప్రారంభోత్సవం చేస్తున్న ఎంఎల్‌ఏ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్థానిక శాసనసభ్యుడు నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలం డి.మత్స్యలేశం గ్రామంలో సోమవారం నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. డి.మత్స్యలేశం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మండల టీడీపీ అధ్యక్షుడు బెండు వ ల్లేశ్వరరావు, కూటమి నేతలు సంపతిరావు నాగేశ్వరరావు, మూగి కొర్లయ్య, మాడుగుల వీరభద్రస్వామి, మెండ రాజారావు. సాదు మల్లేష్, గొంటి నర్సింగరావు, పొన్నాడ అప్పలనాయుడులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో 158 మద్యం షాపులకు పేర్లు ఖరారు

- పారదర్శకంగా మద్యం షాపులు కేటాయింపు
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో 158 మద్యం షాపులకు 158 పేర్లు ఖరారు చేసినట్టు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళావేదిలో నిర్వహించిన మద్యం షాపుల లాటరీ పద్ధతిలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డి. శ్రీకాంత్ రెడ్డి, ఆర్డీవో కె. సాయి ప్రత్యూష లతో కలసి దరఖాస్తు దారులు సమక్షంలో లాటరీ పద్ధతిలో పేర్లు ప్రకటించారు. పోలీసు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పోలీసుల బందోబస్తుతో జిల్లాలో 158 మద్యం షాపులకు 4671 దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకోగా 158 పేర్లను లాటరీ పద్ధతిలో పారదర్శకంగా ప్రకటించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళావేదిక వద్దకు దరఖాస్తు దారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ తిరుపతి నాయుడు, తహసీల్దార్ గణపతిరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

పైడిపల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ నర్తు

విశాలాంధ్ర-కవిటి: ఎం ఎల్ సి నర్తు రామారావు చామంతి దంపతులు సోమవారం విజయ నగరం పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎం ఎల్ సి బొత్స సత్యనారాయణ ను నర్తు రామారావు చామంతి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.

పర్యటనలో సమస్యలు చూసి శంకుస్థాపన చేశా..

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-టెక్కలి: పర్యటనలో ప్రధాన సమస్యలు గుర్తించి చూశానని, అందులో భాగంగా నేడు సుమారు 4.15 కోట్ల నిధులతో రహదారులకు, డ్రైనేజీలకు శంకుస్థాపన చేశానని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇటీవలే వర్షాలు అనంతరం టెక్కలిలో అయ్యప్ప నగర్, మండపోలం లో మంత్రి పర్యటించారు. ఆ పర్యటనలో ప్రజలకు ఉన్న ప్రధాన సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన మాట తెలిసినదే. అందులో భాగంగా కొద్దిరోజుల వ్యవధిలోనే రహదారుల కోసం, డ్రైనేజీల కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె పండుగలో భాగంగా మేజర్ పంచాయతీలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా త్వరలో చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి కష్టమో వాటిల్లకుండా చూసుకుంటానని టెక్కలిని సుందరంగా తీర్చిదిద్దుతానని అన్నారు. త్వరలోనే మంజూరైన నిధులతో అధికారులు రహదారులు డ్రైనేజీలు పనులు ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి, తహసిల్దార్ దిలీప్ చక్రవర్తి, టిడిపి మండల అధ్యక్షులు బాగాది శేషగిరి, పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్, యువత అధ్యక్షులు కామేష్, లాడి శీను, వైసిపి ఎంపీపీ ఆట్ల సరోజినమ్మ, ఎంపీడీవో లక్ష్మీబాయి, ఈవో జగన్నాథ రావు, రెవెన్యూ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, పోలీస్ సిబ్బంది, నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు

పల్లె ప్రగతి కోసమే పల్లె పండగ

ఎమ్మెల్యే గొండు శంకర్

రూరల్ మండల గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రగతి కోసం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలంలోని కిష్టప్ప పేట, సింగపురం, కరజాడ, బైరి తదితర ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ అక్టోబర్ 14 నుంచి 20 వరకు 7 రోజుల పాటు జరిగే వారోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. గ్రామాల్లో నివాసం ఉంటున్న కుంటుంబాలకు ఏడాదిలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి, మెరుగైన జీవనోపాధి కల్పన చేశామని వివరించారు. పల్లెపండగ- పంచాయతీ వారోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘ నిధులను విడుదల చేసిందని తెలిపారు. గత వైసిపి పాలనలో ఐదేళ్లపాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోక అధ్వాన పరిస్థితికి చేరుకుందన్నారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్తు, రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలు ఎదుర్కొన్నారన్నారు. పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. శ్రీకాకుళం నియోజకవర్గానికి సంబంధించి 32 కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు ఇతర పనులు చేపట్టనున్నట్టు వివరించారు. ఆగస్టు 23న నిర్వహించిన గ్రామసభల్లో గుర్తించిన పనులను త్వరితగదన పూర్తి చేయనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు, రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనుల్ని చేపట్టనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఎంపీడీవోలు ఇతర శాఖల అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: గ్రామాల అభివృద్ధి కోసమే పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహిస్తున్నా మని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలో గల నెలవంక, కపాసుకుద్ది గ్రామాల్లో పల్లె పండగ కార్యక్రమం ఎమ్మెల్యే అశోక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం ఉన్న నాయకుడు అవసరమని చంద్రబాబు వంటి నాయకుడి అనుభవాన్ని వాడుకోకపోతే తప్పు చేసినవాళ్లమవుతామని చెప్పారు. చంద్రబాబు బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. పరిపాలన వేరు, రాజకీయాలు వేరని చెప్పారు. సంక్రాంతి నాటికి రోడ్ల పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రచించామని తెలిపారు. అందుబాటులో ఉన్న ఉపాధి నిధులతో బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాల ప్రకారం పంచాయతీ పనులు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి రాజు, కూటమి నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగ గ్రామాల ప్రగతికి సోపానం

ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం: గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు పేరిట సోమవారం రణస్థలం మండలం మహంతి పాలెం లో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు మంజూరైన పనులకు పండుగ వాతావరణంలో భూమిపూజ చేస్తున్నామన్నామని ఎన్ఈఆర్ తెలిపారు. ఉపాధి, ఆర్థిక సంఘం నిధులతో నిర్మాణాలు, సంక్రాంతి కల్లా పూర్తి చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

పల్లె పండగ ద్వారా ..పల్లెలు అభివృద్ధి

ఎమ్మెల్యే గోవిందరావు

విశాలాంధ్ర-జలుమూరు: రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు నుండి ఏర్పాటు చేసే పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పల్లెలు అభివృద్ధి చెందుతాయని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం మండలం చినలోగిడి, పెద్దలోగిడి, లాభరా పలు గ్రామాల్లో సోమవారం జరిగిన పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో 537.25 లక్షలతో 91 చేపట్టనున్నట్లు అన్నారు. ఆయనతోపాటు మండలానికి చెందిన పలువురు టిడిపి నేతలు అధికారులు పాల్గొన్నారు.

సోలార్ రూఫ్ టాప్ తో విద్యుత్ బిల్లు ఆదా

అవగాహన సదస్సులో ఎలక్ట్రికల్ డిఈఈ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథక ములో సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొను సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రికల్ డీఈఈ బి. రవికుమార్ అన్నారు. ఆమదాలవలస రూరల్ సెక్షన్ కార్యాలయం లో పీఎం సూర్య ఘర్ యువజన పథకము పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఇల్లు కలిగినవారు సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకొనుట వలన కలిగే లాభాలను ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. సోలార్ రూఫ్ టాప్ తో విద్యుత్ బిల్లును ఆదా చేసుకోవచ్చునని తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గురించి గ్రామాల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీతో సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ పథకం వలన గృహ వినియోగ దారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని తెలిపారు. ఈ పథకానికి తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు లభిస్తాయి అని వెల్లడించారు. మూడు కిలో వాట్లకు ప్రాజెక్టు విలువ 2,06,400 రూపాయలు ఉండగా ప్రభుత్వం నుంచి సబ్సిడీ 78 వేల రూపాయలువస్తుందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పథకాన్ని వినియోగదారులు వినియోగించుకొని విద్యుత్ చార్జీలను తగ్గించుకోగలరని తెలిపారు. ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రూరల్ ఏఈ బి. రవికుమార్, జెఈ రఘు, సబ్ ఇంజనీర్ మహేష్, లైన్ ఇన్స్పెక్టర్ రామారావు, లైన్ మాన్ లు రామస్వామి, గోవిందరావు, కృష్ణారావు, ఎనర్జీ అసిస్టెంట్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

ఆర్డీవోను కలిసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-టెక్కలి: నూతనంగా రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధితులు స్వీకరించిన ఎం కృష్ణమూర్తి ని సోమవారం డిప్యూటీ డీఎంహెచ్ ఓ డా.శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టెక్కలి డివిజన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు, శానిటేషన్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి వాన సురేష్ కుమార్, వైద్య సిబ్బంది రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరంతో యువకుడు మృతి

మృతిచెందిన రవి (ఫైల్‌ఫోటో)

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: కంచిలి మండలం, గొల్లపుట్టుగ గ్రామానికి చెందిన దాసరి రవి(25) డెంగ్యూ జ్వరంతో ఆదివారం రాత్రి శ్రీకాకుళంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రవి స్థానికంగా చికిత్స పొందుతూ జ్వరం తీవ్రం కావడంతో మూడు రోజుల క్రితం శ్రీకాకుళం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందడంతో తల్లిదండ్రులు దాసరి మోహనరావు, జయమ్మలు కన్నీటి పర్యంత మయ్యారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి : ఎస్పీ

విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రజా ఫిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. చట్ట పరిధిలో చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాద దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఎస్పీ ని కలిసిన త్రినేత్రి...

ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా సోమవారం ఉదయం శ్రీకాకుళం జిల్లా మహిళ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టి. త్రినేత్రి అనంతరం జిల్లా పోలిసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. త్రినేత్రి విశాఖపట్నం రేంజ్ వి.ఆర్ నుంచి మహిళ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బదిలీ పై బాధ్యతలు చేపట్టారు.

ఇన్‌ఛార్జ్‌లతో కాలం గడుపుతున్న 'ఉద్యానవన శాఖ'

నరసన్నపేటకు 'ఉద్యానవన శాఖాధికారి'ని నియమించండి



జీడితోటల దృశ్యం

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గంలోని ఉద్యాన వన పంటలైన మామిడి, జీడి, అరటి, కొబ్బరి, జామ, సపోటా, సీతాఫలం, బొప్పాయి విస్తారంగా పండుతున్నా, ఈ పంటలను పర్యవేక్షించటానికి ఉద్యానవన శాఖాధికారి లేకపోవటం విచారకరమని ఉద్యాన పంటల రైతులు విమర్శలు చేస్తున్నారు. గతంలో నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాలకు ఉద్యాన శాఖధికారిగా పి.ప్రసాద్ విధులు నిర్వహించేవారు. ప్రస్తుతం ప్రసాద్‌కు ఏ.డిగా పదోన్నతి లభించటంతో, నియోజకవర్గానికి శ్రీకాకుళం ఉద్యానవన అధికారిని ఇన్‌ఛార్జ్‌గా ప్రభుత్వం నియమించింది. పూర్తిస్థాయిలో ఉద్యాన అధికారి లేకపోవటంతో ఉద్యాన పంటలు పండించే రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటలు పండించే రైతాంగానికి సబ్సిడీపైనా, ఉచితంగా ఎరువులు, పురుగుమందులు పంపిణీ చేస్తుంది. అలాగే తొలకరిలో కొబ్బరి, మామిడి, జీడి మొక్కలు సబ్సిడీపై అందించే ఉద్యాన శాఖకు అధికారి లేకపోవటంతో రైతులు అధిక ధరలు ఇచ్చి, ప్రైవేటు డీలర్ల వద్ద కొనుగోలు చేస్తున్నారు. గత 2014-19సంవత్సరాల మధ్యలో నియోజకవర్గంలో విధులు నిర్వహించిన ఉద్యాన అధికారులు, వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యాన శాఖ ఇన్‌ఛార్జ్‌లతో కాలం గడిపేశారు. అంతేకాక కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల పండ్ల తోటలకు సబ్సిడీని, మరికొన్ని పంటలకు ఉచితంగా ఎరువులు, పురుగుమందులు, స్ప్రేయర్లు పంపిణీ చేస్తుండగా, నియోజకవర్గానికి ఉద్యాన అధికారి ఫుల్‌టైమ్ లేకపోవటంతో ఉద్యాన రైతులు ప్రభుత్వ పథకాలు చాలావరకూ కోల్పోతున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి, వ్యవసాయశాఖ మంత్రి, కింజరాపు అచ్చెన్నాయుడు ఉద్యాన శాఖపై దృష్టి కేంద్రీకరించి, నరసన్నపేట నియోజకవర్గానికి శాశ్వతంగా ఉద్యాన అధికారిని నియమించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామ అభివృద్ధే కూటమి లక్ష్యం

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-పోలాకి: గ్రామాభివృద్ధి కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. పోలాకి పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా ఉరజాం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరజాం నుండి నర్సాపురం గ్రామం వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 50. లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు మరియు మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గత వైసీపీ పాలనలో అభివృద్ధి పడకేసిందని కూటమి ప్రభుత్వం అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తుందని ఉన్నారు. అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వచ్చే ఐదేళ్లు అన్ని విధాలుగా ఉరజాం పంచాయితీని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామంలో ఉన్న సమస్యలు నేను పూర్తిచేయటం అదృష్టంగా భావించినట్లు తెలిపారు. సమస్యలు లేకుండా గ్రామాలు ఎదగాలని రాష్ట్రం ప్రగతి పదంలో తీసుకెళ్ళాలని అన్నారు. నరసాపురం రోడ్ రాకపోకలకు చాలా ఇబ్బందులను చూశానని త్వరలో బైపాస్ రోడ్ జరుగుతుందని అన్నారు. గ్రామంలో త్రాగు నీరు సమస్యలు శాశ్వతంగా పరిస్కారం చేస్తామని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కొళాయిలు కల్పిస్తామన్నారు. సామాజిక భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్థికంగా రాష్ట్రం పరిస్థితి బాగోలేదు అని అన్నారు. ప్రభుత్వం మూడు లక్షల అరవై కొట్లు అప్పులో ఉందని గుర్తు చేసారు. ఏదేమైనప్పటికి రాష్ట్రం బాగుండాలంటే గ్రామ ప్రాంతాల్లో ఐక్యత తో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ డి సి సి బి చైర్మన్ డోల జగన్, సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన, మండల నాయకులు మిరియాపిల్లి వెంకటప్పల నాయుడు, మాజీ ఎ ఎం సి చైర్మన్ బైరి భాస్కర రావు, రోణంకి కృష్ణంనాయుడు, కిల్లి వేణుగోపాల్, రోణంకి అమ్మినాయుడు, తమ్మినేని భూషణరావు, డోల ప్రసాద్, మాత్స్యశాఖ అధ్యక్షులు త్రినాథరావు, సర్పంచులు, ఎం పి టి సి లు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మురికి వదలని రజకుల బతుకులు

విశాలాంధ్ర-జలమూరు : స్వాతంత్రం అనంతరం అనేక కులాల వర్గాల వారు అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు కానీ చాలా గ్రామాల్లో నేటికీ రజకుల కులంలో మార్పు రాలేదని చెప్పక తప్పదు ప్రతి గ్రామంలో పలు కుటుంబాలు రైతుల సేవలు చేసుకుంటూ కాలాన్ని నడుపుకుంటున్నారు. ఏడాదికి ఒకసారి రైతులు ఇచ్చే ధాన్యాన్ని మరియు నగదును వారు భృతిగా కాలం గడుపుతున్నారు. దసరా దీపావళి సంక్రాంతి అటువంటి ముఖ్య పండుగలో మరింత ఇబ్బందికరంగా ఉంటుందని ప్రతి కుటుంబం యొక్క బట్టలన్నీ ఉతకవలసి వస్తుందని ఇది పురాతన ఆచారంగా పలు రజకులు అంటున్నారు. ఏది బతుకులకు మురికి వదిలేదిపడని నేటికీ ఆ కులం కు చెందిన యువకులు అంటున్నారు.

ఉపాధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-కొత్తూరు : పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా కొత్తూరు మండలం మెట్టూరు, మెట్టూరు బిట్ 1, మెట్టూరు బిట్2 ,మెట్టూరు బిట్ 3, నిలకంటాపురం, నేరడి గ్రామాల్లో తొలి రోజున పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు జరిగాయి. ఇందులో ఎక్కువగా సీసీ రోడ్డు పనులున్నాయి. ఎంపిడిఓ నిరజా, ఇవోపిఆర్డి బీవీఎస్ ప్రసాద్, ఉపాధి ఏపివో ప్రమలత ఆయా గ్రామ సర్పంచ్లు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎంఎల్ఏ గౌతు శిరీష అన్నారు.సోమవారం మండలం పల్లి సారథి గ్రామ పంచాయతీ రూ.31 లక్షలు, డోకులపాడు పంచాయతీ లో రూ.48 లక్షలు తో నిర్మాణం చేపడుతున్న సీసీ రహదారులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి లోపల పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. పంచాయతీలను అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ సురాడ మోహనరావు, మాజీ సర్పంచ్ అంబటి రామకృష్ణ, రేయి గణపతి, దుష్యంత, విశ్వనాథం, ఎంపిడిఓ రమేష్ నాయుడు, పంచాయతీరాజ్ అధికారులు, ఉపాధి హామీ ఏ పి ఓ పిట్ట కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

సత్యవరం పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డిఈవో

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలో సత్యవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం డిప్యూటీ డి.ఈ.వో, విజయకుమారి సందర్శించారు. ఈ సంధర్భంగా ఆమె పాఠశాలకు చెందిన రికార్డులను, పాఠ్య ప్రణాళికలను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, మెనూ ప్రకారం విద్యార్థులకు వండిపెట్టాలని ఏజెన్సీ మహిళలతో అన్నారు. అనంతరం పాఠశాలలో నాడు-నేడు పనులు వివరాలను ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృత్తి విద్య ఎంతయినా అవసరం

విశాలాంధ్ర-రణస్థలం: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రణస్థలం మండలం ఆదర్శ కళాశాల ఇంటర్ విద్యార్థులకు కుట్టు మిషన్ మరియు ఎంబ్రాయిడరి పై దసరా సెలవులలో ఇచ్చిన శిక్షణ ద్వారా ఈ నూతన విద్యావిధానం ప్రకారం జనరల్ సబ్జెక్ట్స్ తోపాటు నేడు విద్యార్థులకు వృత్తి విద్య కూడా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి.కృష్ణ చక్కని శిక్షణ ఇచ్చారన్నారు. శ్రీకాకుళం జిసిడివో నీరజాక్షి సందర్శించి విద్యార్థులకు వృత్తి విద్య ఉపయోగాలు గురించి వివరిస్తూ తగు సూచనలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వృత్తి విద్యా ఉపాధ్యాయురాలు కె.సూర్యకుమారిని అభినందనలు తెలిపారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కుసుంపురం గ్రామానికి చెందిన బత్తిని గోపాలరావు(ఎన్ ఆర్ ఐ) స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణగా అందజేశారు. గ్రామానికి చెందిన మాతృమూర్తి యువజన సంఘం సభ్యుల అధ్యర్యంలో పాఠశాల హెచ్ఎం త్రిలోచన బిసాయి కి అందజేశారు. ఈ సంధర్భంగా పాఠశాల సిబ్బంది బత్తిని గోపాలరావు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

యూత్ క్లబ్ అమరుల ఆశయం నెరవేర్చుదాం : వర్ధంతి సభలో వ్యక్తుల ప్రసంగం

విశాలాంధ్ర-పొందూరు : అణగారిన వర్గాల అభ్యున్నతికి, ప్రజా సంక్షేమ అభివృద్ధికి, నిరంతరం జనచైతన్యమే ధ్యేయంగా పనిచేసే యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ అమరుడు అనకాపల్లి అక్కలనాయుడు మాస్టర్ ఆశయం నెరవేర్చుదామని యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాళ్ళకూరి శాంతారాం తో కూడిన యూత్ క్లబ్ సీనియర్ ప్రముఖుల బృందం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తలు మాట్లాడుతూ పై విధంగా అన్నారు. నీతి నిజాయితీకి, ప్రజా సేవలు అందించడంలో అక్కల నాయుడుకు మరేవ్వరు సాటి లేరన్నారు. ప్రజా సమస్యలపై అవసరమైన ఉద్యమాలకు వెనుకాడని అక్కలనాయుడు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఉపాధ్యాయ వృత్తులో అందరితో మమేకమై శాంతి స్నేహభావాలతో మెలిగి అందరికీ ఆదర్శప్రాయుడైన మాస్టర్ ఆశయాలు నెరవేర్చే దశగా ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. అనాదులైన, అభాగ్యులైన, ఏ మతమైనా, ఏ కులమైనా మనమంతా ఒక్కటే అని చాటి చెప్పే రీతులో వ్యవహరించే శైలని మరువలేమన్నారు. ముందుగా అక్కల నాయుడు మాస్టర్ విగ్రహానికి మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి, ఎంపీటీసీ అనకాపల్లి వాణి, సర్పంచ్ రేగిడి లక్ష్మి,గాడు నాగరాజు, దండా సూరిబాబు, మణిభూషణరావు, గుడ్ల చంద్రశేఖర రావు,సీనియర్ జర్నలిస్టులు వాండ్రంగి కొండలరావు, రాయి పిల్లి రాంబాబు, మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు మొగదాల రమణారావు, కోరుకొండ విజయ్ కుమార్, అనకాపల్లి అప్పన్న, ఆట్ల చంద్రశేఖర రావు లతో కూడిన పలువురు ప్రముఖులు అక్కల నాయుడు మాస్టర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా అక్కలనాయుడు విగ్రహానికి ఆయన తనయుడు అనకాపల్లి శివకుమార్ సతీ సమేతంగా నుదుటి తిలకం దుద్ది ఘనంగా జోహార్లు అర్పించారు. వందలాది జనం గొంతు లేకమై సమైక్యరాగగీతమై పోరెత్తిన రీతిలో జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలోపాలిశెట్టి సూర్యప్రకాశరావు, పట్టాన శ్రీనివాసరావు, బలివాడ శివకుమార్, ధర్మవరపు పోలి నాయుడు, బొడ్డేపల్లి జనార్ధన రావు, మల్లిక బుజంగరావు, ఆట్ల చంద్రశేఖర రావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో హరిపురం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మందస : ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నేటి వరకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో జిల్లావ్యాప్తంగా విజయ దుందుభి మోగిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, హరిపురం విద్యార్థులు కంచరాన జ్యోషిత, గున్న ప్రక్షిత, గున్న సాయి ప్రణీత, మూల పవిత్ర, నల్ల భాగ్యశ్రీ, గజరావు జ్యోత్స్న, దండ త్రిలోచన, అందాల రష్మిత, గున్న ప్రణీత , లబ్బ శ్రావ్య తమ ప్రతిభను చాటుతున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ఉమారాజ్, సర్పంచ్ జే పురుషోత్తం, ఎంపీటీసీ సభ్యులు ఏ అప్పన్న, తల్లితండ్రుల కమిటీ చైర్మన్ కొంచాడ సురేష్ కుమార్, పిఎంసి వైస్ చైర్పర్సన్ మల్లెన హిమావతి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బి గున్నయ్య , మార్పు ట్రస్ట్ చైర్మన్ ఎం ఖగేశ్వరరావు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కాలంలో వరుస విజయాలతో పాఠశాలకు ప్రథమ స్థానంలో నిలిపి 60 వేల రూపాయలు నగదు బహుమతిని ప్రధానోపాధ్యాయులకు అందజేయడం ద్వారా పాఠశాల అభివృద్ధికి సహకరించినటువంటి విధానాన్ని పలువురు ప్రస్తుతించారు. ఈ విజయాలకు అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది కి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులను క్విజ్ లలో పాల్గొనేటట్లు చేయడం వల్ల పోటీ తత్వం, విజ్ఞాన పరంగా సమగ్ర అభివృద్ధి అలవడి ఉన్నత స్థానాలలోకి చేరడానికి దోహదపడుతుందని పలువురు పేర్కొన్నారు.

ఐతమ్‌లో ముగిసిన ఎన్‌సీసీ వార్షిక శిక్షణ



విశాలాంధ్ర-టెక్కలి: ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 14వ ఆంధ్రా బెటాలియన్ శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి 14 వరకు జరిగిన కంబైండ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (సిఎటిసి-6) సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఐతమ్ చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు ముఖ్య అతిదిగా పాల్గొని,ఎన్సిసి గౌరవవందనం స్వీకరించారు. శ్రీకాకుళం ఎన్సిసి బెటాలియన్ కమేండింగ్ ఆఫీసర్ కల్నల్ అమర్నాద్ సాహ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ ప్రసూన్ కుమార్ పండా, కార్యదర్శి ఎల్.ఎల్. నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావులు పాల్గొని, ఈ క్యాంపులో ఉత్తమ ప్రతిభ కనవరచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. క్యాంపు ద్వారా విద్యార్థులు వ్యక్తిగత, సామాజిక అంశాలపై పూర్తి అవగాహన పొందారని కల్నల్ సాహ పేర్కొన్నారు. ఈ క్యాంపు విజవంతం కావడానికిపూర్తిగా సహకరించిన ఐతమ్కు కల్నల్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్సిసి విద్యార్థులు ఈ శిక్షణా కాలంలో రక్తదానం చేయడం ప్రత్యేకంగా అభినందనీయమని చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు అన్నారు. ఈ ప్రత్యేక క్యాంపుకు పర్యవేక్షకులుగా 14వ ఆంధ్రా బెటాలియన్ కల్నల్ అమర్నాద్ సాహు, కల్నల్ ప్రసూన్ కుమార్ పండా, ఐతమ్ డైక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, సుబేదార్ మేజర్ సుభా షచంద్, క్యాంప్ కమేండింట్ మేజర్ వి.మహేశ్, అద్యుటెంట్ కెప్టెన్ డాక్టర్ వై. పోలినాయుడు, ఐతమ్ ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ టి.మురళీమోహన్, కె.రవికుమార్, ట్రైనర్ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టు భూముల ఆక్రమణపై అధికారులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-పొందూరు : మండలకేంద్రం అంబేద్కర్ కూడలి సమీపంలో సర్వేనంబరు 198లో శాలిహుండాం వేణుగోపాలస్వామి ఆలయం ట్రస్టుకు సంభందించిన విలువైన భూమిలో ఆక్రమణలను ట్రస్టు చైర్మన్ సుగ్గ మదురెడ్డి, దేవాదాయశాఖాధికారులు ప్రసాదబాబు. దుర్గాప్రసాద్‌లు సోమవారం పరిశీలించారు. జిల్లాదేవాదాయశాఖ ఏసీ ప్రసాద్ పట్నాయక్ ఆదేశాలతో భూమికి సంభందించిన పత్రాలతో ఆక్రమణ భూమిలో నందల వ్యాపారం నిర్వహిస్తున్న కె. భూలోకను 4 రోజుల లో ఖాళీచేయాలని ఆదేశించారు. ఎటువంటి అనుమతి లేకుండా ట్రస్టుభూమిలో నిర్మించి న నిర్మానానికి విద్యుత్ మీటర్కు ఇచ్చిన ఎన్ వోసీని రద్దు చేయాలని పంచాయతీ ఈవో మోహన్ బాబుకు వినతిపత్రం ఇచ్చారు. తహసీల్దార్ కార్యలయంలో ఇన్చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లకు, ఏఎస్ఐ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేస్తారు. త్వరలోను ట్రస్టుభూమిని ఆక్రమించినవారిపై నాయవరంగా చర్యలు తీసుకుంటామని ట్రస్టు చైర్మన్ మదురెడ్డి తెలిపారు.

శ్రీ బానమ్మ రాములయ్య ట్రస్ట్ ఉదారత

జన సైనికుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కవిటి: శ్రీబానమ్మ రాములయ్య ట్రస్ట్ సభ్యులు తమ ఉదారతను చాటుకున్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోగల జగతి పంచాయతీలోని బట్టివాని పాలేం గ్రామం లో జనసైనికదు హేమరాజు కుమారుదు మదన్ గత కొంతకాలంగా తల సేమియా వ్యాధి తో బాధపడుతున్నాడు.విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు, విశ్రాంత డి.ఎస్.పి ఎస్ వి వి ప్రసాద్ రావు శ్రీ బానమ్మ రాములయ్య ట్రస్ట్ ద్వారా మదన్ కు తల సేమియా వైద్యానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే కూటమి నాయకులు తరుపున 3వేల రూపాయలు మదన్ కు అందజేశారు. మరి ఇంత మంది దాతలు ముందుకు వచ్చి మదన్ను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు భావన నారాయణమూర్తి, ప్రియా జోగయ్య, పూడి ప్రవీణ్, గంతి శ్రీనివాసరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల అధ్యక్షులు

విశాలాంధ్ర-టెక్కలి: మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డివిజనల్ రెవెన్యూ అధికారి ఎం కృష్ణమూర్తిని సోమవారం టెక్కలి టిడిపి మండల అధ్యక్షులు బాగాది శేషగిరి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన పుష్పగుత్యాన్ని అందజేశారు. మండలంలో ఉన్న పలు సమస్యల గురించి ఆర్డిఓ తో చర్చించారు. ఆర్డీవో సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

కొత్తూరులో 4 మద్యం షాప్‌ల లాటరీ విజేతలు

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో 4 మద్యం షాప్ లు ను లాటరీ ద్వారా దక్కించుకున్నారు షాప్ నెంబర్ 83 కుమిలి. రామస్వామి. షాపు నెంబర్ 84 లాడీ అరుణ కుమారి షాప్ నెంబర్ 85 నెల్లి అచ్చుత రావు, షాప్ నెంబర్ 86 వంజరావు వెంకటరమణ లకు పై 4 షాప్ లు లాటరీ లో దక్కేయి.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

విశాలాంధ్ర-పొందూరు: మండలం బి.కంచరాం పంచాయతీకి సంభందించిన నిధులు దర్వినియోగం చేసారంటూ టీడీపీ మండల ప్రధానకార్యదర్శి గ్రామ నాయకులు వందాన మురళి సోమవారం జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసారు. 14, 15 ఆర్థికసంఘ నిధులతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మాణం చేయకుండా నిధులు డ్రా చేశారని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని పిర్యాదులో పేర్కొన్నారు. పనుల ఎస్టిమేషన్, ఎం.బుక్ కాపీలను పిర్యాదుతో జతపరిచినట్లు మురళి పత్రికాప్రకటనలో తెలిపారు. ఆస్తిరి తల్లి గుడినుంచి ఎం. రామరావు ఇంటివరకు సీసీ రోడ్డు వేయకుండా సుమారు 2.80 లక్షలు బిల్లు డ్రాచేసారని దీనిలో పంచాయతీ సర్పంచ్ తో పాటు ఇంజనీరింగ్ అధికారులు. సచివాలయ సిబ్బంది అవినీతికి పాల్పడ్డాన్నారు గ్రామంలో పలు పనులు చేయకుండా బిల్లులు డ్రా చేసారని వీటన్నింటిపైనా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

పారదర్శకంగా పుస్తక నిర్వహణ : ఏ.పి.ఎం కూర్మారావు

విశాలాంధ్ర-హిరమండలం : గ్రామ సంఘాలతో పాటు మహిళా స్వయం శక్తి సంఘాల పుస్తక నిర్వహణ పారదర్శకంగా అందరికీ అర్థమయ్యేటట్లు ఉండాలని వెలుగు ఏ.పి.ఎం. పైడి కూర్మారావు సోమవారం తెలిపారు. ప్రతి సంఘం కూడా ప్రగతికి పది సూత్రాలను తూచా తప్పకుండా పాటించేటట్లు సిబ్బంది బాధ్యత వహించాలన్నారు. స్థానికంగా కోరాడ మరియు శుభలయ లలో సంఘాల పుస్తక నిర్వహణను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి స్వయం శక్తి సంఘం కూడా తమ సొంత నిధులను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. పొదుపు నుంచి అప్పులు ఇచ్చుకుంటే తద్వారా వచ్చే వడ్డీ సంఘ సభ్యులందరికీ చెందుతుందని వివరించారు. ప్రతి సంఘ సభ్యురాలుకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీనిధి బ్యాంకు నుంచి సభ్యురాలి అవసరమేరకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ అప్పన్న తో పాటు వి.వో.ఏ.లు అనకాపల్లి లలిత, కింజరాపు భారతి పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి రహదారులే ప్రధానం : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-పోలాకి: గ్రామలు అభివృద్ధికి రహదారులే ప్రధానం అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం రెహమాన్ పురం గ్రామంలో పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద 38.50 రూపాయలు నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపేట వేస్తూ గ్రామ స్వరాజ్యా సాధన దిశగా అడుగులు వేస్తుందని అని అన్నారు. గ్రామ అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ డిసిసిబి చైర్మన్ డోల జగన్, సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన, మండల నాయకులు మిరియాపిల్లి వెంకట అప్పలనాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కరరావు, తమ్మినేని భూషణరావు, రోణంకి కృష్ణం నాయుడు, కిల్లి వేణుగోపాల్, కిల్లి మోహన్రావు, మత్స్య శాఖ అధ్యక్షులు త్రినాథరావు, లుకలాపు రాంబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మందస మెయిన్ రోడ్డు అక్రమణలు తొలగించండి

బీజేపీ అధ్యక్షుడు పొందర దుదిష్టి

విశాలాంధ్ర-మందస: మందస మెయిన్ రోడ్ నుండి చిల్లుండ, డిమిరియా గ్రామ రహదారి అక్రమణలు తొలగించి విస్తరింపజేయాలని మందస మండల బీజేపీ అధ్యక్షుడు పొందర దిదుష్టి అన్నారు. సోమవారం మందసలో విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రం బస్ స్టాండ్ నుండి పంచాయతీ కార్యాలయం మీదుగా నిత్యం ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొంటున్నారని,ఈ రహదారి సుమారు ఆరు గ్రామాలకు ప్రధాన రహదారి ఇదేనని అన్నారు. అంతే కాకుండా మందస పంచాయతీ కార్యాలయంకు, బ్యాంకుకు, ప్రముఖ దేవాలయాలకు ప్రధాన రహదారి కావడం ఈ రహదారిలోనే అక్రమణల వలన మరింత ఇరుకు రహదారిగా మారిపోయిందని ఆయన వాపోయారు.ఇదే రహదారిలో మద్యం దుకాణాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు మహిళలు ,భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గతంలో అధికారులు చేసిన సర్వే కొలతలు మేరకు ఆక్రమణలు తొలగించి రహదారి విస్తరణ చేయాలని స్థానిక శాసన సభ్యులు గౌతు శిరీషను కోరారు.

లాటరీలో వరించిన మద్యం దుకాణాలు...

విశాలాంధ్ర-టెక్కలి : పరిధిలో ఉన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల టెక్కలి, మెలియాపుట్టి, నందిగాం మద్యం దుకాణాలుకు సోమవారం లాటరీ విధానంలో ఎంపిక అయిన వారు వీరేనని ఎక్సైజ్ సీఐ మీరాసాహెబ్ తెలిపారు. టెక్కలి పరిధిలో 11 మద్యం దుకాణాలకి, టెక్కలి మండలానికి సంబంధించి 98- ఏ బాలరాజు, 99- ఆర్ గణేష్ చౌదరి, 100- కే ప్రవీణ్ కుమార్, 101/102-కె కోదండరామయ్య, 103- డి మోహన్ రావు, 14 ఎం రమణబాబు దక్కించుకోగా, నందిగాం మండలంలో 105- కే మోహన్ కుమార్, 106 సురేష్ కుమార్ దక్కించుకోగా, మెలియాపుట్టి మండలంలో 107- ఎం వినోద రావు, 108 ఎల్ మని దక్కించుకున్నట్లు సీఐ తెలియజేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు త్వరలోనే మద్యం దుకాణాలు ప్రారంభించుకోవచ్చని తెలిపారు.

అర్ధరాత్రి తల్లి, బిడ్డను ఆదుకున్న 108 సిబ్బంది

విశాలాంధ్ర-టెక్కలి : లంబుగాం శ్యామల్ అనే నిండు గర్భిణి ఖుర్ద నుండి పర్లాకిమిడి ట్రైన్ లో ప్రయాణిస్తుండగా టెక్కలి సమీపించేసరికి పురిటి నొప్పులు ఎక్కువై ట్రైన్లోనే డెలివరి అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న నందిగాం 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స చేశారు. అదే సమయం లో అక్కడికి చేరుకున్న టెక్కలి నియోనాటల్ 108 సిబ్బంది సంఘటన స్థలంలో వున్న పండంటి మగ శిశువును వెహికల్ లో ఎక్కించి, ప్రథమ చికిత్స అందించి టెక్కలి జిల్లా ఆసుపత్రిలో చేర్చినట్లు 108 సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది దేవాది శ్రీనివాస రావు, బొంతల రాము, మూగి దుర్గారావు, వాన కుమార్ స్వామి మరియు నౌపడ రైల్వే స్టేషన్ ఆర్ పి ఎఫ్ సిబ్బంది ఆర్ జానకి రావు, డి శ్రీనివాస రావు ఉన్నారు.

మన్యం జిల్లాలో ఎంపికైన 52 షాపుల వివరాలను వెల్లడించిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో 52 మద్యం షాపులకు లాటరీ ద్వారా సోమవారం ఉదయం డ్రా తీయగా ఎంపికైన మద్యం షాపుల ఓనర్లను జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ప్రకటించారు. అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకతతో చేపట్టామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మద్యం షాపుల లాటరీలో జిల్లా కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ రామచంద్రరావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిషోర్, ఎక్సైజ్ శాఖ సి ఐ, ఎస్ఐలు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లాలోని 15 మండలాల పరిధిలో షాపులకు ఎంపికైన వారివివరాలు ఇలా ఉన్నాయి.

బలిజిపేట - గోపాలశెట్టి వెంకటరమణ
బలిజిపేట - తెంటు వెంకటప్పలనాయుడు
బలిజిపేట - కొత్తపల్లి శ్రీరామ్మోహనరావు
బలిజిపేట - సుంకరి సాయి రమేష్
బలిజపేట - పైల నాగభూషణరావు
భామిని - గవర సుహారాణి
గరుగుబిల్లి - మఠ్రాపు స్వర్ణలత
గరుగుబిల్లి - నల్ల చంద్రశేఖర రావు
గరుగుబిల్లి - ఎస్.బినోద్ కుమార్
జివిల్ పురం - బొట్టాడ రవిబాబు
జి ఎల్ పురం - తోయక దామోదర్
జిఎంవలస - తానలశ్రీనివాసరావు
జిఎంవలస - కల్ల రవికుమార్
కొమరాడ - భోగి శ్రీధర్
కొమరాడ - పళ్ళ శ్రీనివాసరావు
కురుపాం - వారణాసి కృష్ణమూర్తి
కురుపాం - యడ్ల పోలిషు
మక్కువ - దామినేని సతీష్ కుమార్
మక్కువ - వై.సంతోష్ కుమార్
మక్కువ - పెంట మహేశ్వరరావు
పాచిపెంట - నెమలిపూరి ధనలక్ష్మి
పాచిపెంట - మజ్జి వరలక్ష్మి
పాచిపెంట - దత్తి పైడిపునాయుడు
పాలకొండ రూరల్ - తొట్టాది కాంతమ్మ
పాలకొండ రూరల్ - పట్ట సాయికుమార్
పాలకొండ - కలగ వెంకటకన్నంనాయుడు
పాలకొండ - నల్లన రామ్మోహనరావు
పాలకొండ - చిట్టిరి గౌరినాయుడు
పాలకొండ - లోడగల అప్పన్న
పార్వతీపురం రూరల్ - మరిపి అప్పలనాయుడు
పార్వతీపురం రూరల్ - రెడ్డి తవిటి నాయుడు
పార్వతీపురం రూరల్ - అప్పలనాయుడు రెడ్డి
పార్వతీపురం రూరల్ - రెడ్డి తవిటి నాయుడు
పార్వతీపురం మున్సిపాలిటీ - బడే శ్రీరాములు
పార్వతీపురం మున్సిపాలిటీ - పురుషోత్తం నాయుడు .ఎం
పార్వతిపురం మున్సిపాలిటీ - చెల్లారపు సీతంనాయుడు
పార్వతీపురం మున్సిపాలిటీ - కొత్తూరు పద్మారావు
సాలూరు గ్రామీణమండలం - వుప్పల సుధర్శనరావు
సాలూరుగ్రామీణమండలం - డొంక కరుణ
సాలూరుమునిసిపాలిటీ - గేదెల రామకృష్ణ
సాలూరుమునిసిపాలిటీ - పూసర్ల శ్రీలక్ష్మి
సాలూరుమునిసిపాలిటీ - పొట్నూరు అఖిలేష్ కుమార్
సాలూరు మునిసిపాలిటీ - నల్ల స్రవాణి
సాలూరుమునిసిపాలిటీ - వారద కనకరాజు
సీతంపేట - వాతక కావ్య
సీతంపేట - కొండగొర్రె అన్నపూర్ణ
సీతానగరం - గాజాపు శంకరరావు
సీతానగరం -దామినేని వీరవెంకట సత్యవరప్రసాద్
సీతానగరం - కర్రి శివున్నాయుడు
సీతానగరం - ఆరిసెట్టి గోవిందరాజు
వీరఘట్టం - పొట్నూరు వెంకటరమణ
వీరఘట్టం - శ్రావణకుమార్ కెంగువ